క్లుప్తంగా

ఓపెన్ స్కూల్‌ను వినియోగించుకోవాలి

చెన్నారావుపేట : ఓపెన్ స్కూల్‌ను సద్వినియోగం చేసుకోవాలని హెచ్ఎం, ఓపెన్ స్కూల్ కో–ఆర్డినేటర్ ఉమారాణి, అసిస్టెంట్ కో–ఆర్డినేటర్ బాలాజీరావు తెలిపారు. మండలంలోని ఉప్పరపల్లి హైస్కూల్‌లో ఓపెన్ స్కూల్ ప్రవేశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువు మధ్యలో ఆపేసిన పదో తరగతి పూర్తి చేయలేని వారికి అడ్మిషన్‌లు కల్పిస్తున్నామన్నారు. పదవ పరీక్ష పూర్తి కాగానే ఇంటర్ చదువుకోవచ్చన్నారు. 2023–24 విద్యా సంవత్సరానికి ప్రవేశాలకు ఈ నెల 10 నోటిఫికేషన్ విడుదల చేశారన్నారు. ఆగస్టు 10 వరకు చివరి తేది ఉందన్నారు. ఆలస్య రుసుముతో ఆగస్టు 11 నుంచి 31 వరకు ఉందన్నారు. వివరాలకు 98667 76286 ని సంప్రదించాలని వెల్లడించారు.

సంగెం: తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఓపెన్ టెన్త్, ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలు ప్రారంభించినట్లు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు.

గుండెపోటుతో ప్రభుత్వ ఉపాధ్యాయుడి మృతి


కిరణ్‌కుమార్(ఫైల్)

దుగ్గొండి: మండలంలోని నాచినపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న కిరణ్‌కుమార్ మంగళవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందాడు. ఉదయాన్నే ఇంట్లో కుప్పకూలడంతో ఆస్పత్రికి తరలించే క్రమంలో మృతి చెందాడు. స్థానిక పాఠశాలలో కిరణ్‌కుమార్ 8 ఏళ్లుగా ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. మృతదేహాన్ని ఎంఈఓ సత్యనారాయణ, పీఆర్‌టీయూ నాయకులు ఈదునూరి రవీందర్‌రెడ్డి, పరుపాటి సుధాకర్‌రెడ్డి, రవికిరణ్, సర్పంచ్ పెండ్యాల మమతారాజు, హెచ్ఎం దుర్గాప్రసాద్, ఉపాధ్యాయులు సందర్శించి నివాళులు అర్పించారు.

వ్యక్తిపై కుక్కల దాడి

వర్ధన్నపేట: పట్టణంలో ఓ వ్యక్తిపై పిచ్చికుక్క దాడి చేసింది. పట్టణానికి చెందిన బెజ్జం పాపారావు మంగళవారం ఉదయం వాకింగ్ కోసం ఇంట్లోంచి బయలుదేరాడు. వాకింగ్ పూర్తి చేసుకుని ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో ఊర కుక్కలతో పాటు పిచ్చి కుక్క దాడి చేసింది. దీంతో ఆయనకు గాయాలు కావడంతో వెంటనే ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లి చికిత్స చేయించుకున్నాడు. నిత్యం పట్టణంలో కుక్కలు స్వైర విహారం చేస్తూ ప్రజలను గాయాల పాలు చేస్తున్నా మునిసిపాలిటీ అధికారులు పట్టించుకోవడం లేదని పట్టణ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అధికారులు స్పందించి వెంటనే కుక్కలను తరలించి కుక్కల దాడుల నుంచి కాపాడాలని కోరుతున్నారు.

తల్లి, కుమారుడిపై కేసు

నల్లబెల్లి: ఆస్తిని ధ్వంసం చేసిన తల్లి కుమారులపై మంగళవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై నగేష్ తెలిపారు. మండలంలోని నారక్కపేటకు చెందిన కన్నూరు రమేశ్ తను గతంలో కొనుగోలు చేసిన 968 చదరపు గజాల్లో ఇంటి స్థలంతో పాటు ఖాళీ స్థలం చుట్టూ రాతి కనీలతో హద్దులు ఏర్పాటు చేసుకున్నాడు. సోమవారం తెల్లవారుజామున నారక్కపేటకు చెందిన ఎండీ హసీన్, ఎండీ ఆశాబీ జేసీబీ సాయంతో హద్దురాళ్లు పగులగొట్టి ఆస్తిని ధ్వంసం చేయగా సుమారు రూ.30 వేల ఆస్తినష్టం జరిగినట్లు తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నగేష్ తెలిపారు.

ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు

చెన్నారావుపేట: బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్ జన్మదిన వేడుకలను బీజేపీ నాయకులు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు వనపర్తి మల్లయ్య, పోతరాజు రాజు, కిషన్, కుమారస్వామి, తదితరులు ఉన్నారు.

స్వచ్ఛసర్వేక్షణ్‌లో భాగస్వాములు కావాలి



నల్లబెల్లి: గ్రామాల్లో నిర్వహించే స్వచ్ఛసర్వేక్షణ్ గ్రామీణ కార్యక్రమంలో ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని ఏపీడీ సాయిచంద్ అన్నారు. స్థానిక రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన స్వచ్ఛసర్వేక్షణ్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల వ్యర్థాలు, వృథానీరు, తడి పొడి చెత్త వ్యర్థాలు నిర్వహణతో పాటు పారిశుద్ధ్య తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఎంపీడీఓ విజయ్‌కుమార్, ఎంపీఓ కూచన ప్రకాష్, ఏపీఓ వెంకట నారాయణ, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక వైఖరితోనే రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు

- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి
- రేవంత్ దిష్టిబొమ్మ దహనం చేసిన బీఆర్ఎస్ శ్రేణులు


నర్సంపేట: రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నర్సంపేట: 24 గంటల ఉచిత కరెంట్ పథకం ఎత్తివేయాలని టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి అనడం హేయమైన చర్య అని స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌ను నమ్మితే రైతుబీమా పథకం, రైతుబంధు, ధరణి కూడా వద్దంటారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే దేశానికి రోల్ మోడల్‌గా నిలిచిన అవార్డులు అందుకున్న పథకాలన్నింటిని తీసేస్తారని ఆరోపించారు. గంటలో ఎకరం నీరు ఎలా పారుతుందో రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. వ్యవసాయానికి మూడు గంటల కరెంట్ ఎలా సరిపోతుందో కాంగ్రెస్ పార్టీ సమాధానం చెప్పాలన్నారు. అతని వ్యాఖ్యలను ఖండించే దమ్ము కాంగ్రెస్ నాయకులకు ఉందా అని ప్రశ్నించారు. పీసీసీ అధ్యక్షుడే ఈ మాట మాట్లాడుతున్నారంటే ఆ పార్టీ విధానం అర్థం చేసుకోవచ్చన్నారు. పూర్తిగా రైతు వ్యతిరేక పార్టీగా కాంగ్రెస్ మారిందన్నారు. నర్సంపేట డివిజన్ వ్యాప్తంగా 179 గ్రామ పంచాయతీలలో బుధవారం ఉదయం 10 గంటలకు నిరసన కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటనను ఖండిస్తూ బీఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వ్యవసాయ రైతు వ్యతిరేక ఆలోచనలో భాగంగానే ఇలాంటి ప్రకటన చేశారన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, పట్టణ కార్యదర్శి వెన్నుముద్దల శ్రీధర్‌రెడ్డి, బీఆర్‌టీయు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ మినుముల రాజు, కౌన్సిలర్లు, రాజు, ఎండి.పాషా, రజితచంద్రమౌళి, గోలియానాయక్, గ్రంథాలయ డైరెక్టర్ కుమారస్వామి, పార్టీ ఉపాధ్యక్షుడు పెరుమాండ్ల ప్రభాకర్‌రెడ్డి, పెండ్యాల యాదగిరి, రాయరాకుల సారంగం, ప్రచార కార్యదర్శి మండల శ్రీనివాస్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్‌కె ఇర్ఫాన్, తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తెలంగాణలో ఉచిత విద్యుత్‌ను ఎత్తివేస్తామనడం దుర్మార్గమని ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్యలు అన్నారు. మండల కేంద్రంలో ఉచిత విద్యుత్‌ను ఎత్తివేస్తామనడాన్ని నిరసిస్తూ మంగళవారం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ వెంకట్‌రెడ్డి, సర్పంచ్‌లు ఐలయ్య, సోమయ్య, సోషల్ మీడియా కన్వీనర్ దాసరి రమేష్, ఉపసర్పంచ్‌లు మేడిద కుమార్, కిషన్, పూర్ణచందర్ పాల్గొన్నారు.

పీసీసీ చీఫ్‌పై నిప్పులు చెరిగిన బీఆర్ఎస్

వర్ధన్నపేట: పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం మండలంలోని ఇల్లందలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వరంగల్–ఖమ్మం జాతీయ రహదారిపై ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి మాట్లాడుతూ రైతులను నట్టేట ముంచడానికి కాంగ్రెస్ పార్టీ వేచి చూస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సుంకరి సాంబయ్య, ఎంపీటీసీ గొడిశాల శ్రీనివాస్, నాయకులు ఎల్లస్వామి, నాంపెల్లి వెంకన్న, బొచ్చు జ్యోతి, జోగుల కుమారస్వామి, పాల్గొన్నారు.


వర్ధన్నపేట : ఇల్లందలో..


నెక్కొండలో..

నల్లబెల్లి: మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఊడ్గుల ప్రవీణ్‌గౌడ్ మాజీ ఎంపీపీలు బానోత్ సారంగపాణి, కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కోటిలింగాచారి, శ్రీనివాస్‌గుప్తా, మోహన్‌రెడ్డి, శివాజీ, ప్రతాప్‌సింగ్, రాజారాం, ఎంపీటీసీ జయరావు, శ్రీనివాస్, పాల్గొన్నారు.

నెక్కొండ: రైతాంగ గురించి మాట్లాడే నైతిక హక్కు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి లేదని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య అన్నారు. స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లో బీఆర్ఎస్ శ్రేణులు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. సర్పంచ్‌లు సురేందర్, మహ్మద్ మైబూబ్‌పాష, హరికిషన్, రవి, అరవింద్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వెంకన్న, పట్టణ అధ్యక్షుడు బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీత్లా భవాని వేడుకలు


ఖానాపురం: పర్శనాయక్‌తండాలో బోనాలతో వెళ్తున్న మహిళలు


చెన్నారావుపేట : వేడుకల్లో పాల్గొన్న తండా ప్రజలు

నర్సంపేట రూరల్ : మండలంలోని రాములునాయక్‌తండా, మహేశ్వరం గ్రామ శివారులోని అమృనాయక్ తండాలో సీత్లా భవాని వేడుకలను ఘనంగా నిర్వహించారు. లంబాడీల ఆరాధ్య దైవం పెద్ద పుశాల కార్తీ మొదటి మంగళవారం పండుగను భక్తి శ్రద్ధలతో మొక్కులు చెల్లిస్తారు. మహిళలు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నైవేద్యాన్ని తీసుకొని ర్యాలీగా వెళ్లి మొక్కులు చెల్లించి పూజలు చేస్తారు.

ఖానాపురం : మండల వ్యాప్తంగా ఘనంగా సీత్లా పండుగ వేడుకలను నిర్వహించారు. మండలంలోని పర్శనాయక్‌తండ, నాజీతండ, ఖానాపురంతో పాటు పలు గ్రామాల్లో ఎస్టీలు నీళ్ల బోనాలతో గ్రామ శివారులో ఉన్న సీత్లాభవాని గుడి వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాటపోతులను బలి ఇచ్చి గొడ్లదాటుడు చేసి ఫలహారాలు పంపిణీ చేపట్టారు. దీంతో తండాల్లో పండుగ వాతావరణం సంతరించుకుంది. పండుగ సందర్భంగా ఖానాపురంలో ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య, వల్లెపు శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట: మండలంలోని తండాల్లో మంగళవారం సీత్లా పండుగ వేడుకలను గిరిజనులు వైభవోపేతంగా జరుపుకున్నారు. గిరిజన సంప్రదాయ దుస్తుల్లో గ్రామ శివారులోని పొలిమేరలో వేడుకలు నిర్వహించుకున్నారు.

సంగెం: గిరిజనుల ప్రకృతి దేవతా సీత్లా పండుగను ఘనంగా జరుపుకున్నారు. బంజారాల కట్టు బొట్టు, సంప్రదాయాలు, భాష ఇతరులకు ఉంటుంది. గిరిజనులు ఎక్కువగా ప్రకృతిని ప్రేమించడం, పూజించడంతో పాటుగా పశుసంపదను కాపాడుకోవడం చేస్తుంటారు. కార్యక్రమంలో సర్పంచ్ గుగులోత్ రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండి: మండలంలోని పీజీతండా గ్రామంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ నునావత్ మంగమ్మ, ఉప సర్పంచ్ అజ్మీర రవీందర్, మాజీ ఎంపీటీసీ లావుడ్యా లలితశ్రీనివాస్ పాల్గొన్నారు.

రాయపర్తి: మండలంలోని గిరిజన తండాల్లో ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమాల్లో సర్పంచ్ సరితసజ్జన్, ఆజ్మీరా యాకూబ్, నాగేందర్, హనుమ, సురేష్, వెంకటేష్, భాస్కర్, ప్రవీణ్, వెంకన్న పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ


మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మార్నేని

నర్సంపేట : పట్టణంలోని వల్లభనగర్ మూడో వార్డుకు చెందిన ఎదరబోయిన రాజశేఖర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మంగళవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ఓబీసీ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి, నర్సంపేట మండల అధ్యక్షుడు బానోతు లక్ష్మణ్‌నాయక్, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి మోటం రవికుమార్, 5వ వార్డు అధ్యక్షుడు పొన్నం నర్సింహారెడ్డి, 14వ వార్డు అధ్యక్షుడు మహ్మద్ బాబా, తదితరులు ఉన్నారు. అలాగే పట్టణంలోని 14వ వార్డుకు చెందిన యాలసాల వీరస్వామి, ఒకటవ వార్డుకు చెందిన మేడిపల్లి లక్ష్మిలు మంగళవారం మృతి చెందారు. టీపీసీసీ సభ్యుడు పెండెం రామానంద్, నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతిలు మృతదేహాలపై పూలమాలలు వేసి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. వారి వెంట కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌కుమార్, మాజీ వార్డు మెంబర్ గాజుల రమేష్, పట్టణ కార్యదర్శులు మోటం రవికుమార్, గొర్రె నవీన్, తదితరులు ఉన్నారు.

దుగ్గొండి: మండలంలోని నాచినపల్లికి చెందిన బీజేపీ నాయకుడు శ్రీరామోజు బ్రహ్మం 10 రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. బ్రహ్మం 30 ఏళ్ల పాటు టీడీపీలో పనిచేశారు. వివిధ పార్టీలలో ఉన్న నాటి టీడీపీ మిత్రులంతా కలిసి రూ. 21వేల ఆర్థికసాయాన్ని మృతుడి కుటుంబ సభ్యులకు అందించారు. వారి వెంట రత్నాకర్‌రెడ్డి, మల్లన్న, చంద్రమౌళి, వెంకటరెడ్డి పాల్గొన్నారు. అలాగే నాచినపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈఓ ములుక రాజయ్య అనారోగ్యంతో మృతి చెందగా మృతదేహాన్ని డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ మంగళవారం సందర్శించి నివాళులు అర్పించారు. పాలకవర్గం సమకూర్చిన రూ. 20 వేలు మృతుడి కుటుంబ సభ్యులకు అందించారు. ఆయన వెంట డీసీసీబీ డైరెక్టర్ చెట్టుపల్లి మురళీధర్, నోడల్ ఆఫీసర్ నాగనారాయణ, ఎంపీపీ కోమలభద్రయ్య, వివిధ సంఘాల చైర్మన్లు, తదితరులు ఉన్నారు.

విద్యార్థుల అభివృద్ధికి ఆర్ఎస్ కృషి


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న, శ్రీనివాస్, విద్యార్థులు

నర్సంపేట : బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ రాష్ట్రానికి సీఎం కాకున్న విద్యార్థులపై దేశవ్యాప్తంగా ఎవరూ చేయని అభివృద్ధి చేశారని బీఎస్పీ నియోజకవర్గ అసెంబ్లీ నాయకుడు డ్యాగల శ్రీనివాస్ అన్నారు. హన్మకొండలో ఈనెల 20న జరిగే బహుజన విద్యార్థి గర్జన కరపత్రాలను పట్టణంలో డిగ్రీ విద్యార్థులచే మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఐపీఎస్ రాష్ట్ర పోలీస్‌శాఖలో అడిషనల్ డీజీపీ స్థానంలో ఉన్నా అడిషనల్ డీజీపీ స్థానాన్ని వదులుకొని బడుగు బలహీన వర్గాల విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపాలనే ఉద్దేశంతో గురుకులాల సెక్రటరీ పదవి బాధ్యతలు తీసుకోవడం జరిగిందని అన్నారు. బహుజన విద్యార్థి గర్జనకు ముఖ్య అతిథిగా బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీన్‌కుమార్ హాజరవుతారని తెలిపారు. నర్సంపేట నియోజకవర్గంలో అత్యధికంగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు, మేధావులు, నిరుద్యోగులు వేలాదిగా తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

నర్సంపేట రూరల్ : చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుందని ఎస్సై రవీందర్ తెలిపారు. పట్టణంలోని స్నేహ నగర్‌కు చెందిన యాసాల వీరస్వామి (58)ని ఈసంపల్లి దావీదు, ము లుగూరి సుధాకర్‌లు భూమి గురించి తన భర్తను మూడు నెలల క్రితం తిట్టడంతో తీవ్ర మనోవేదకు గుర్తై అనారోగ్యం పాలయ్యాడు. ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. భార్య స్వరాజ్యం ఫిర్యాదు మేరకు వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు..

ఇద్దరి రిమాండ్

మహేశ్వరంలో శ్మశాన వాటిక వద్ద అనుమానాస్పద స్థితిలో ఉన్న ఉజ్జన్ మృతి చెందాడు. ఈ కేసులో మృతికి కారణమైన బోళ్ల సతీష్, జక్కుల మధును అరెస్ట్ చేసి ఏసీపీ సంపత్‌రావు సమక్షంలో చూపించి, రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

జీపీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి


పర్వతగిరి : మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ ఉద్యోగులు

నర్సంపేటరూరల్/పర్వతగిరి/దుగ్గొండి/ఖానాపురం/నెక్కొండ/చెన్నారావుపేట/సంగెం/రాయపర్తి : గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి, కనీస వేతనం రూ. 19500 చెల్లించి, బీమా సౌకర్యం కల్పించాలని ఎమ్మార్పీఎస్ మహాజన సోషలిస్టు పార్టీ జాతీయ నాయకులు కొల్లాపల్లి ప్రణయ్‌దీప్, డీబీఆర్‌పీఎస్ జాతీయ అధ్యక్షుడు అందె రవిలు అన్నారు. జీపీ కార్మికులు చేస్తున్న దీక్షలు మంగళవారం నాటికి ఆరోవ రోజుకు చేరుకున్నాయి. ఆయా మండల కేంద్రాల్లో ఎంపీడీఓ కార్యాలయం నుంచి అంబేడ్కర్ సెంటర్ వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించి నిరసన వ్యక్తం చేశారు.


రాయపర్తిలో..


నెక్కొండ: అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు


సంగెంలో..


ఖానాపురం : ర్యాలీ నిర్వహిస్తున్న జీపీ కార్మికులు


దుగ్గొండి: లక్ష్మీపురంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందిస్తున్న జీపీ కార్మికులు

సంక్షిప్త సమాచారం

మధ్యాహ్న భోజనం ప్రారంభించాలి



నర్సంపేట రూరల్ : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు ప్రభుత్వం మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తామని చెప్పి నేటి వరకు ప్రారంభించలేదని ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేశ్ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం ప్రారంభించాలని కోరుతూ విద్యార్థులతో కలిసి ఖాళీ ప్లేట్లతో నిరసన వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనం లేకపోవడంతో విద్యార్థులు పస్తులు ఉండే పరిస్థితులు నెలకొంటున్నాయన్నారు. కార్యక్రమంలో ప్రశాంత్, త్యాగరాజన్, వినయ్‌కుమార్, రఘు, రామకృష్ణ, ప్రసాద్, రమ్య, రవళి, సునీత, కావ్యశ్రీ, (పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత



నర్సంపేట : నల్లబెల్లి మండలం నారక్కపేటకు చెందిన తిప్పారపు రాజేశ్వరి కొంత కాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతూ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఈ విషయాన్ని మాజీ ఎంపీపీ బానోతు సారంగపాణి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా స్పందించి రూ.2లక్షల 50వేల విలువ గల ఎల్‌ఓసి ఇప్పించారు.

మొక్కలు ప్రగతికి మెట్లు



నెక్కొండ: మొక్కలు ప్రగతికి మెట్లు అని సర్పంచ్ మాదాసు అనంతలక్ష్మి అన్నారు. మండలంలోని అలంకానిపేటలో మంగళవారం పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా ఆమె ఇంటింటికీ మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీవ కోటి మనుగడకు మొక్కలే ఆధారమన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కర్పూరపు శ్రీనివాస్, ఉప సర్పంచ్ గుంటుక నర్సయ్య, వార్డు సభ్యులు చీకటి యాకలక్ష్మి, పసునూటి వెంకన్న, డెక్క శోభారాణి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు చీకటి శ్రీనివాస్, ఈజీఎస్ ఎఫ్ఏ మంగిశెట్టి శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో తిరుగుపండుగ ఉత్సవాలు



రాయపర్తి: మండలంలోని మైలారంలో గత నెలలో జరిగిన రామాలయంలో జరిగిన మహాప్రతిష్ఠాపన ధ్వజస్తంభ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. మంగళవారం తిరుగుపండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. దీంతో గ్రామంలో సందడివాతావరణం నెలకొంది. కార్యక్రమంలో జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, సర్పంచ్ లేతాకుల సుమతియాదవరెడ్డి, ఎంపీటీసీ గాడిపెల్లి వెంకన్న, గబ్బెట యాకయ్య, భీమారెడ్డి, గూడెల్లి వెంకన్న, బుచ్చిరెడ్డి, బండ యాదగిరి, వెంకటయ్య, సుధాకర్, ఎల్లస్వామి, పరుపాటి రవీందర్‌రెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

హరితహారాన్ని విజయవంతం చేయాలి



నల్లబెల్లి: హరితహారం కార్యక్రమాన్ని బాధ్యతగా భావించి ప్రజలు విజయవంతం చేయాలని వైస్ ఎంపీపీ గందె శ్రీలత శ్రీనివాస్ గుప్తా అన్నారు. మంగళవారం రుద్రగూడెంలో ఇంటింటికీ ఐదు మొక్కలను ఆమె పంపిణీ చేశారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించాలని కోరారు.కార్యక్రమంలో సర్పంచ్ మల్లాడి కవిత, పంచాయతీ కార్యదర్శి పద్మనాభస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలి



నర్సంపేట: రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 12న రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన పాఠశాలలు, కళాశాలల బంద్‌ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి పైస గణేష్ పిలుపునిచ్చారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మంగళవారం సమావేశం నిర్వహించారు. బంద్ విజయవంతం కోసం వి ద్యా సంస్థల యా జమాన్యాలు, విద్యార్థులు సహకరించాలని కోరా రు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కొ య్యల మోహన్, నితిన్, సర్వేష్, మహేష్, పార్థు, కిరణ్, సందీప్, శశి, సిద్ధు, పాల్గొన్నారు.

విద్యార్థులకు షూ, బెల్ట్‌ల పంపిణీ



చెన్నారావుపేట: మండలంలోని జల్లీ హైస్కూల్‌లో దాతలచే షూ, టై, బెల్ట్‌లను జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి సారయ్య, చేతుల మీదుగా గణిత ఉపాధ్యాయుడు జగన్మోహన్ మంగళవారం పంపిణీ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన యూనిఫాంకు తోడుగా టై, బెల్ట్, షూ ఉంటే విద్యార్థులలో క్రమశిక్షణ పెరగడంతో పాటు చదువుకోవాలనే ఆసక్తి పెరుగుతుందన్నారు. ప్రైవేట్‌కు దీటుగా విద్యాబోధనను అందిస్తున్న ఉపాధ్యాయ బృందాన్ని, గణిత ఉపాధ్యాయుడిని అభినందించారు. గణిత ఉపాధ్యాయుడు జగన్మోహన్ మాట్లాడుతూ తన బంధువులు కొడకండ్ల శ్రీనివాస్, ఇమ్మడి అనంతం, డాక్టర్ గన్ను వెంకటేశ్వర్లు దాతృత్వంతో రూ.40 వేల విలువ చేసే షూస్, టై, బెల్ట్‌లు అందించడం జరిగిందన్నారు. అందించిన దాతలకు కాంప్లెక్స్ హెచ్ఎం సరళ, ఎస్ఎంసీ చైర్మన్ రజిత, సర్పంచ్ సతీష్‌లు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో స్టేట్ రిసోర్స్‌పర్సన్ చారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



వర్ధన్నపేట: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వైద్యుల సూచనలు, సలహాలను తప్పక పాటించాలని స్థానిక జెడ్పీటీసీ మార్గం భిక్షపతి అన్నారు. మంగళవారం మండలంలోని బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నల్లబెల్లిలో హనుమకొండలోని శ్రీ లక్ష్మినరసింహ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సర్పంచ్ ముత్యం దేవేంద్ర సంపత్‌తో కలిసి జెడ్పీటీసీ ప్రారంభించారు. గ్రామంలోని ప్రజలు సుమారు 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్య శిబిరంలో డాక్టర్ సౌజన్యరెడ్డి, డాక్టర్ తేజస్విని, సిస్టర్లు పరహత్, ఉష, వైద్య పరీక్షలు నిర్వహించారు. పీఆర్‌ఓ రవీందర్‌రెడ్డి, బాలవికాస ప్రతినిధులు పాల్గొన్నారు.